# గ్రామదేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి**



**పటాన్ చెరు (జిన్నారం), ఏప్రిల్ 3,(సమయం న్యూస్):** గ్రామ దేవతల ఆశీర్వాదాలతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఐశ్వర్యంతో జీవించాలని , గ్రామ దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గడ్డపోతారం మున్సిపాలిటీ మున్సిపల్ పరిధిలోని చౌదరిగూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవాన్ని గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్మల గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఉదయం నుంచే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, పూజలు, హోమాలు, మంగళ వాయిద్యాలతో కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామ దేవతకు ప్రత్యేక అలంకరణలు చేసి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం బొడ్రాయి ప్రతిష్టను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆశీర్వాదాలతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఐశ్వర్యంతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామ దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారంగా రూ. 50,000/- విరాళాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించి, వెంటనే అందించారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సాంప్రదాయాలు, సంస్కృతులు పరిరక్షించబడతాయని పేర్కొన్నారు. గ్రామంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, ఇంద్రసేనారెడ్డి, పెంటేష్, సత్యనారాయణ, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, నాయకులు పరమేశ్వర్ రెడ్డి, రాజేష్, అశోక్, రవీందర్, శ్రీనివాస్, సదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం జీవన జ్యోతిర్లింగాలయంలో ఘనంగా మండల పూజ

- ఉదయం నుంచే అభిషేకాలు, రుద్రహోమం, లక్ష బిల్వార్చన
- ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి



**పటాన్ చెరు (జిన్నారం), ఏప్రిల్ 3 (సమయం న్యూస్):** మున్సిపల్ కేంద్రంగా పేరొందిన జిన్నారం పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ జీవన జ్యోతిర్లింగాలయంలో మండల వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉదయం వేళల నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు పంచామృత అభిషేకాలతో ప్రారంభమయ్యాయి. అనంతరం రుద్రహోమం, లక్ష బిల్వార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ పూజలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయి. ఆలయంలో ప్రతిష్ఠించిన జీవన జ్యోతిర్లింగ మరకత లింగేశ్వర స్వామిని దర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తంగేడుపల్లి పీఠాధిపతి శ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిన్నారంలో నిర్మించిన జీవన జ్యోతిర్లింగాన్ని దర్శించిన వారికి అన్ని కష్టాలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. ఈ ఆలయం నిర్మాణం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో భాగ్యంగా మారిందని, భక్తులు భక్తిశ్రద్ధలతో సేవలు చేస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతు οదని ఆయన అన్నారు. మండల వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, భక్తులు, శివస్వాములు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం మీద జిన్నారం జీవన జ్యోతిర్లింగాలయంలో జరిగిన మండల పూజ కార్యక్రమం ఘనంగా, విజయవంతంగా ముగిసింది.

# బిసి పొలిటికల్ ఫ్రంట్ మరియు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ జయంతి



**హైదరాబాద్, ఏప్రిల్ 3సమయం న్యూస్ :** దొడ్డి కొమరయ్య 99వ జయంతి సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ మరియు బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నైజం పాలనకు వ్యతిరేకంగా దాదాపుగా నాలుగు వేల మంది అమరులయ్యారు అని అన్నారు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు. పటేల్ పట్వారి దేశ్ముఖ్ వ్యవస్థకు వ్యతిరేకంగా వీరంతా పోరాడారు. అప్పుడు ఎంత దోపిడీ జరిగిందో ఇప్పుడు కూడా అంతే దోపిడీ జరుగుతుంది. దొడ్డి కొమురయ్యను గుర్తు చేసుకుంటే తెలంగాణ సాయుధ పోరాటం గుర్తుకొస్తుంది. కొన్ని వేల ఎకరాల భూములు భూస్వాముల చేతుల్లోనే కేంద్రీకృతమయ్యాయి. బైరాన్పల్లి సంఘటనను గుర్తు చేసుకుంటే ఒళ్ళు గగురు పొడుస్తుంది అని అన్నారు బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ చైర్మన్ చిరంజీవులు. దేశానికి స్వాతంత్రం వచ్చి సంబరాలు జరుపుకుంటే మనం మాత్రం భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం సాగించాము. 4000 మంది మరణానికి కారణమైన కాసిం రాజ్విని ప్రత్యేక విమానంలో పాకిస్తాన్ కు పంపించారు. త్యాగాలు మనవీ, భోగాలు అగ్రవర్ణాలవీ అవుతున్నాయి. ఇప్పటికైనా ప్రజలు మేల్కోవాలి. రాబోయే కాలంలో తెలంగాణలో ఒక విప్లవాత్మకమైన మార్పు రాబోతుంది. ఇప్పటివరకు చేసిన త్యాగాలు చాలు.. ఇప్పుడు మనం రాజ్యాధికారాన్ని సాధించాలి. కులగణనలో బీసీ కాలమ్ లేకుండా చేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళలపై ఎనలేని ప్రేమను కురిపిస్తుంది. కానీ బీసీ మహిళలకు సంబంధించిన రిజర్వేషన్లు మాత్రం తేల్చడం లేదు. రాహుల్ గాంధీ ఉత్తర కుమారుడిలా రిజర్వేషన్లపై మాట్లాడారు. బీసీల పట్ల ఏ పార్టీలకు చిత్తశుద్ధి లేదు. బీసీలకు రాయితీలు కల్పిస్తామని వారు మాత్రం లక్షల కోట్ల రూపాయలను పోగేసుకుంటున్నారు. బీసీలు ఆత్మ అభిమానంతో కాకుండా రాయితీలపై బతకాలని ప్రభుత్వం చూస్తుంది. బీసీల రాజ్యాధికారం రావాలంటే పోరాటం చేయాల్సిందే. దోపిడీ పాలకుల వల్ల మనకు న్యాయం జరగదు. మనమే రాజ్యాధికారాన్ని చేపడితే అందరికీ న్యాయం జరుగుతది అని అన్నారు ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చీరంజీవులు. అగ్ర వర్ణాలు దోపిడీదారుల చేతుల్లోనే భూములు మరియు రాజ్యాధికారం కీలుబొమ్మ అయింది అన్నారు బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్. భూభారతితో పేదల భూములను దోచుకుంటున్నారు. 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఉద్యమాలు చేసి అమరులు అవుతుంటే, 10 శాతం ఉన్న అగ్రకులాలు రాజ్యాధికారాన్ని తమ చేతిలో పెట్టుకుని శాసిస్తున్నారు. 80 ఏళ్ల నుంచి బీసీలు కొట్టుమిట్టాడుతూనే ఉన్నారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో బీసీల రాజ్యాధికారాన్ని సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ భూమి కోసం భుక్తి కోసం పోరాడి అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతిని జరుపుకుంటూ ఆయన చరిత్రను గుర్తు చేసుకుంటున్నామని, పోరాట స్ఫూర్తిని మనకు నేర్పిన యోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు ఎల్కట్టి విజయకుమార్. నిజాం పాలనకు, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య. ప్రస్తుత పరిస్థితుల్లో మరోసారి భూమి కోసం కొట్లాడే పరిస్థితి వచ్చింది. మనవారు ఎవరు, ఇతరులు ఎవరు అనేది తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన ఓట్లు మనమే వేసుకొని రాజ్యాధికారాన్ని సాధించాలి. రజాకర్ల వారసుడైన రేవంత్ రెడ్డిని గద్దె దించాలన్నారు బైరి శేఖర్. మహనీయుల పోరాటం మనకు స్ఫూర్తి. వారి ఆదర్శాలను మనం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రైతాంగ పోరాటంలో పాల్గొని దొడ్డి కొమురయ్య అమరుడయ్యారు అన్నారు అంబాల నారాయణ గౌడ్. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య. అప్పుడు దోచుకున్నది అగ్ర కులాలే, ఇప్పుడు పాలించేది అగ్ర కులాలు. మన ఓట్లతో రాజ్యాధికారాన్ని సాధించి మన పైన జులూం చేస్తున్నారు. మనం రాజ్యాధికారాన్ని సాధిస్తేనే దీని అంతకు చేయొచ్చు అని అన్నారు అయిలి వెంకన్న గౌడ్. మహనీయుల జయంతి మరియు వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం శోచనీయమని అన్నారు పొలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్ దుర్గయ్య గౌడ్.

# అధైర్య పడకండి, అండగా ఉంటాం.

- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి మున్సిపల్(మం)ఏప్రిల్ 03(సమయం న్యూస్)**

ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో, కద్లాపూర్, రాపోల్ గ్రామాల్లో 1200 వందల ఎకరాల భూముల కోల్పోతున్న రైతులు కాంగ్రెస్ ప్రభుత్వనికి నిరసనగా, 11వ రోజు రిలే నిరహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో, రాపోల్, కద్లాపూర్ గ్రామాలకు శుక్రవారం వారికి మద్దతుగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సంఘీభావం తెలిపారు. మీ కోసం మేము కూడా మీ పోరాటంలో భాగమై, ఆసరాగా మీకు మద్దతుగా ఉంటాం అని, అన్ని రకాలుగా అండగా నిలుస్తాం అని, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని మీ భూములు తీసుకోకుండా పోరాటం చేద్దామని తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు.

# దాచారం గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం

**- బోరు మోటారు ఏర్పాటు చేసిన కౌన్సిలర్ ఇంద్రసేన**



**పటాన్ చెరు (జిన్నారం), ఏప్రిల్ 3,(సమయం న్యూస్):** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని దాచారం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. కిష్టయ్యపల్లి వార్డు కౌన్సిలర్ ఇంద్రసేన ఆధ్వర్యంలో గ్రామంలోని బోరుకు కొత్త మోటారు ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలకు ఉపశమనం కలిగింది. కొంతకాలంగా గ్రామంలో నీటి కొరత తీవ్రంగా ఉండడంతో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు దూర ప్రాంతాల నుంచి నీరు తెచ్చుకోవాల్సి వస్తుండడంతో వారి దైనందిన జీవనం కష్టసాధ్యంగా మారింది. ఈ సమస్యను గుర్తించిన కౌన్సిలర్ ఇంద్రసేన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టారు. దీంతో గ్రామంలోని బోరులో కొత్త మోటారు అమర్చించారు. మోటారు అమరిక పూర్తవడంతో తాగునీరు సరఫరా మళ్లీ ప్రారంభమై, గ్రామ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. దీంతో గ్రామంలో నెలకొన్న నీటి ఇబ్బందులు తొలగి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇంద్రసేన మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే స్పందించి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ సమస్యను త్వరగా పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు కౌన్సిలర్ ఇంద్రసేనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ మంత్రి టి.హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి.. పుష్ప గుచ్ఛం అందించిన కొడంగల్ మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్



**కొత్తపల్లి మండలం, ఏప్రిల్,03(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంతు శ్రీ లోక మసంద్ మహరాజ్ (భావోజి జాతర )సందర్భంగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి టి. హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి బోకే (పుష్ప గుచ్ఛం)అందించిన కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ ఆర్. మధుసూదన్ యాదవ్....

## పేట రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఎస్. సతీష్ రెడ్డి..




**నారాయణపేట, ఏప్రిల్,03 (సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఎస్. సతీష్ రెడ్డి శుక్రవారం పదవిబాధ్యలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుల పట్ల ప్రతి ఫిర్యాదును పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## బావోజి జాతర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.





**కొత్తపల్లి మండలం, ఏప్రిల్,03(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ గురు లోకామసంద్ మహారాజ్ (బావోజి జాతర) బ్రహ్మోత్సవంలో మాజీ మంత్రులు టీ.హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి పట్నం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమలు చేయడం జరిగింది.

